క్లుప్తంగా

ఖలీల్‌వాడిలో వన్ వే ప్రారంభం



ఖలీల్‌వాడి: నగరంలోని ఖలీల్‌వాడిలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నందున వన్ వే ను ప్రారంభించినట్లు ట్రాఫిక్ సీఐ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఖలీల్‌వాడిలోకి వచ్చే వాహనదారులు రమేశ్ థియేటర్ చౌరస్తా నుంచి మాత్రమే లోపలికి రావాల్సి ఉంటుందని, బయటకు వెళ్లాలంటే ఇతర మార్గాల ద్వారా వెళ్లాలని సూచించారు. అందుకు అనుగుణంగా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నా రు. వాహనదారులు నిర్లక్ష్యంగా పార్కింగ్ చేసి నా, పోలీసుల సూచనలు పాటించక పోయినా చర్యలు తప్పవన్నారు. విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు వాహనదారులు, ప్రజలు సహకరించాలని సీఐ కోరారు. ట్రాఫిక్ ఎస్సై వినోద్, ఏఎస్సైలు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

గుజరాతీల ఆధిపత్యాన్ని అడ్డుకుందాం

నిజామాబాద్ సిటీ: గుజరాతి, రాజస్థాన్ మార్వాడీల ఆర్థిక ఆధిపత్యానికి వ్యతిరేకంగా నిర్వహించే పోరాటాలకు బీఎల్‌టీయూ మద్దతు ఉంటుందని, వారి ఆధిపత్యాన్ని అడ్డుకోవడానికి ఉద్యమించాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ శుక్రవారం కోరారు. ఉత్తర భారతదేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, ఆధిపత్య దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణలోని బహుజన శ్రామిక ప్రజలు ఉద్యమించాలన్నారు. బతుకుదేరువు కోసం వ్యాపారం, ఉద్యోగం చేసుకునే హక్కు ఉన్నప్పటికీ స్థానిక ప్రజలపై ఆధిపత్యం చేయాలని చూస్తే తెలంగాణ ప్రజలు సహించబోరని ఆయన అన్నారు.

రెడ్‌క్రాస్‌లో రక్తదానం

నిజామాబాద్ రూరల్: నగరంలో రెడ్‌క్రాస్‌లో రాష్ట్ర చిరంజీవి యువత సెక్రెటరీ బింగి మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు రక్తదానం చేశారు. చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని 12 మంది అభిమానులు రక్తదానం చేసినట్లు మోహన్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, జనసేన పార్టీ జిల్లా ఇన్‌చార్జి గుండా సంతోష్, ఎండల సురేశ్, కులాచారి నవీన్, నేలపల్లి శ్రీనివాస్, రమేశ్, ప్రకాశ్ చారి తదితరులు పాల్గొన్నారు.

సీడ్ బాల్స్ చల్లిన విద్యార్థులు

మోపాల్: మండలంలోని సిర్‌పూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలోని ఖాళీ ప్రదేశాల్లో సీడ్ బాల్స్ చల్లినట్లు ఉపాధ్యాయులు శ్యామల, మోహన్ శుక్రవారం తెలిపారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు పచ్చదనం, మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను హెచ్ఎం సత్యనారాయణ అభినందించారు.

కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగురవేస్తాం

సుభాష్‌నగర్: నిజామాబాద్ కార్పొరేషన్‌తో పాటు జెడ్పీ, మండల పరిషత్‌లలో కాషాయ జెండాను ఎగురవేస్తామని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ల లక్ష్మీనారాయణ శుక్రవారం అన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన లక్ష్మీనారాయణను పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా కమిటీలో స్థానం కల్పించిన ఎంపీ అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

మోపాల్: మండలంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని రూరల్ సీఐ సురేశ్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో శాంతి కమిటీ, మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇన్‌చార్జి తహసీల్దార్ సరిత, ఎస్సై జాడె సుస్మిత, మండపాల నిర్వాహకులు, వీడీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	101,600	వెండి(కిలో)	1,20,000
22 క్యారెట్స్	93,795		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	60	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	80	దోసకాయ	20	40
దొండకాయ	40	80	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	70	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	25	50	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	80	కరివేపాకు	40	80
మెంతికూర	40	80	చామగడ్డ	30	60
కొత్తిమీర	30	60	చిక్కుడుకాయ	30	60
పుదీనా	40	80	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	25	50			

–సుభాష్‌నగర్

జనప్రియనగర్‌లో అన్నీ సమస్యలే..

- అధ్వానంగా ఉన్న రోడ్లు
- రోడ్లపైనే మురుగునీరు
- ఇబ్బంది పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు



ఖాళీ స్థలంలో నిలిచిన మురుగునీరు



అధ్వానంగా ఉన్న జనప్రియనగర్ కాలనీ రోడ్డు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 18వ డివిజన్ జనప్రియనగర్ కాలనీ ఏర్పడి 20 ఏళ్లు అవుతోంది. అయినా కాలనీ సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడం లేదు. దీంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ రోడ్డంతా గుంతలమయంగా మారింది. వర్షాలు పడితే రోడ్లపైనే మురుగునీరు, వర్షపు నీరు నిలుస్తోంది. సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ఖాళీ ఉన్న ప్రదేశాల్లో మురుగునీరు నిలుస్తోంది. దీంతో ఆ ప్రాంతంలోని స్థానికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా వీధి దీపాలు కూడా సరిగ్గా లేవు. ఆస్తి పన్నులు చెల్లిస్తున్నా కాలనీలో నెలకొన్న సమస్యలను మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదంటు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, పాలకులు స్పందించి కాలనీలో నెలకొనన సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

నడవడానికి ఇబ్బంది ఉంది



మా కాలనీలో ఉన్న దారి గుండా నడవాలంటే ఇబ్బంది ఉంది. రోడ్డంతా గుంతల మయంగా మారడంతో వాహనదారులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిల్లో ఈ దారి గుండా ప్రయాణించాలంటేనే భయంగా ఉంది. గుంతలగుండా ప్రయాణించిన పలువురు గాయాలపాలయ్యారు.

– గోపాల్, కాలనీవాసి

డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదు



కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదు. దీంతో కాలనీవాసులందరు ఇబ్బందులు పడుతున్నాం. సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అధికారులు, పాలకుల వద్దకు వెళ్లినా స్పందన కరువైంది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను పరిష్కారించాలి.

– శివప్రసాద్, జనప్రియనగర్‌కాలనీ ప్రధాన కార్యదర్శి

దేవాలయాల భూములను కాపాడాలి



సర్వసమాజ్ సభ్యులకు వినతిపత్రం అందజేస్తున్న పటేల్ ప్రసాద్, సభ్యులు

నిజామాబాద్ రూరల్: దేవాలయాల భూములు, ఆస్తులను కాపాడాలని దేవాలయ పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు పటేల్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం నగరంలోని సిర్నాపల్లి గడిలో సర్వసమాజ్ కమిటీ, దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ఆలయాల భూములు, ఆస్తులను కాపాడేందుకు పోరాటాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నగరంలో పెద్ద రామాలయం, కంఠేశ్వర్, శంభుని గుడి, బోధన్‌లోని ఇంద్ర నారాయణ ఆలయం, రెంజల్ మండలం నీలా రామాలయం, పెద్దగుట్టలోని దేవుని మాన్యం భూమి, సిరికొండలోని లొంక ఆలయం, ఇందల్వాయి రామాలయ భూములు, ఆస్తులు కబ్జాకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయాల పరిరక్షణకు అన్ని కుల సంఘాల సభ్యులు, హిందువులు పాటుపడాలని అన్నారు. అనంతరం దేవాలయ పరిరక్షణ సమితి చేపడుతున్న పోరాటాలకు అండగా నిలవాలని, ఆలయ భూములను రక్షించాలని కోరుతూ సర్వసమాజ్ కమిటీ సభ్యులకు ఆయన వినతిపత్రం అందజేశారు. సమావేశంలో సర్వ సమాజ్ అధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ, ఊర పండగ కమిటీ అధ్యక్షుడు రామర్తి గంగాధర్, పద్మశాలి సంఘం నగర అధ్యక్షుడు దత్తాత్రి, హమాలీ సంఘం అధ్యక్షుడు పరశురాం, ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షుడు జలిగం గోపాల్, వివిధ కుల సంఘాల నాయకులు రాజు, సుభాష్, కంకణాల లక్ష్మణ్, భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి కృషి చేస్తా



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పట్టణ మోటాటిరెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు

సుభాష్‌నగర్: నిజామాబాద్ పట్టణ మోటాటిరెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గాధారి సంజీవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోతె నవీన్‌రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, మురళీరెడ్డి, కార్యవర్గసభ్యులు వినోద్‌రెడ్డి, జగన్‌రెడ్డి, గంగారెడ్డి, రవీందర్, సలహాదారుడు నాగిరెడ్డి, అన్నం సతీశ్ రెడ్డి, రాజేందర్, హన్మేందర్ పాల్గొన్నారు.

గుంజిళ్లను శిక్షగా పరిగణించవద్దు



యోగాపై అవగాహన కల్పిస్తున్న అందె జీవన్‌రావు

డిచ్‌పల్లి: పాఠశాలల్లో విద్యార్థులతో గుంజిలు తీయించడాన్ని శిక్షగా పరిగణించవద్దని రాష్ట్ర అవార్డు గ్రహీత, గుంజీళ్ల జాతీయ ప్రచారకుడు అందె జీవన్‌రావు పేర్కొన్నారు. 'సూపర్ బ్రెయిన్ యోగా' అనే అంశంపై శుక్రవారం మండలంలోని ఘన్‌పూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జీవన్‌రావు అవగాహన కల్పించారు. సూపర్ బ్రెయిన్ యోగా అనేది గుంజీళ్ల మెరుగైన విధానమని, క్రమ పద్ధతిలో వీటిని ఆచరించడం ద్వారా మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. ఆ పరిశోధనా వివరాలను ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆనంద్, ఉపాధ్యాయులు నారాయణ, రవి, సరోజిని, ధనలక్ష్మి, సంతోష్, లలిత, శకుంతల, శ్రీనివాస స్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ హక్కుల సాధనే లక్ష్యం



నిజామాబాద్‌నాగారం: బీసీ హక్కుల సాధనే లక్ష్యంగా పోరాటాలు చేస్తామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరేందర్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ, బీసీ నాయకురాలు ఆకుల లలిత అన్నారు. శుక్రవారం నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బీసీలు తమ హక్కులను సాధించుకోవడం కోసం ఐకమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బొబ్బిలి నర్సయ్య, జిల్లా మున్నూరు కాపు సంఘం వైస్ ప్రెసిడెంట్ బంటు బలరాం, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఫోరం చైర్మన్ చిరంజీవులు, ఓయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ పటేల్, కరిపె గణేశ్, రాజా గౌడ్, కోయేడి నరసింహులు గౌడ్, నాయకులు తదితరురలు పాల్గొన్నారు.

దోమలు పెరగకుండా జాగ్రత్త వహించాలి

డిచ్‌పల్లి: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు దోమల నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఎల్‌హెచ్‌పీ లు మలేహ సుల్తానా, నవత, వినీత్ పేర్కొన్నారు. శుక్రవారం ఇందల్వాయి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి మండలం దేవనగర్, సుద్దపల్లి, నడిపల్లి గ్రామాల్లో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించి జ్వర సంబంధిత రక్తపరీక్షలు చేశారు. అనంతరం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి నీటి నిల్వ గల ప్రాంతాలను గుర్తించి తొలగించారు. దోమల నివారణకు డెమో పాస్ స్ప్రే చేయించారు. దోమలు, ఈగల వల్ల వచ్చే వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రాజేందర్, ఆరోగ్య కార్యకర్తలు వెంకట్ రెడ్డి, గంగుబాయి, సుజాత, సావిత్రి, ఆశా కార్యకర్తలు సంధ్య, నిర్మల, ఇందిరా, రుక్సానా, నిశాంతి, రేణుక, స్వప్న, లత తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు చలో హైదరాబాద్

నిజామాబాద్ సిటీ: బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకు పార్లమెంట్‌లో చట్టం చేయాల ని డిమాండ్ చేస్తూ శనివారం చలో హైదరాబాద్ నిర్వహించనున్నట్లు బీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ శుక్రవారం తెలిపారు. ఇందిరాపార్క్‌లో నిర్వహించే ధర్నాలో బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని అన్నారు.

హైదరాబాద్‌లో మహా ధర్నా

సిరికొండ: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై శనివారం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకుడు బాలయ్య కోరారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ధర్నా కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. నాయకులు దేవిసింగ్, రవి, శ్రీనివాస్‌రావు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్–1 ఏడీఈ ఆర్ చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. నగరంలోని 33/11 కేవీ వినాయక్‌నగర్, మిర్చి కంపౌండ్, పవర్ హౌజ్, అర్సాపల్లి సబ్‌స్టేషన్లలో 4వ శనివారం నిర్వహణ కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అన్నారు. విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

28న నిధి ఆప్కే నికట్

నిజామాబాద్ రూరల్: ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని ఈ నెల 28న నిర్వహించనున్నట్లు పీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ జి.వరప్రసాద్‌బాబు శుక్రవారం తెలిపారు. చందూర్ మండల కేంద్రంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రాఘవేందర్, బాన్సువాడలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. పీఎఫ్ సమస్యలు ఉన్నవారు కార్యక్రమాలకు హాజరు కావాలని కోరారు.

గ్రామాల్లో పనుల జాతర



గోప్య తండాలో భూమి పూజ చేస్తున్న అధికారులు



నల్లవెల్లిలో పనులను ప్రారంభిస్తున్న ఎంపీడీవో

సిరికొండ/ ఇందల్వాయి: సిరికొండ మండలంలోని పెద్దవాల్గోట్, గోప్యతండా, సర్పంచ్ తండా, న్యావనంది తదితర గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో భాగంగా వివిధ అభివృద్ధి పనులను అధికారులు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, పీఆర్ డీఈ హైమద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు నర్సింగ్, గాదారి నర్సారెడ్డి, రాంరెడ్డి, సంతోష్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, జయరాం, జీవన్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయి మండలంలో పలు గ్రామాల్లో 24 పశువుల షెడ్‌లు, 1 గొర్రెల షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఎంపీడీవో అనంత్ రావు తెలిపారు. కార్యక్రమాల్లో ఏపీవో పోశెట్టి, టీఏ మోతిరామ్, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, ఏఎంసీ డైరెక్టర్ రాజు, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని వివేక్‌నగర్ తండాలో అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి శివశంకర్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో అర్గుల్ సొసైటీ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సురేంద్ర వర్మ, మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ జితేందర్ నాయక్, జీపీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



ఆర్‌బీవీఆర్‌ఆర్ పాఠశాలలో నివాళులు అర్పిస్తున్న అడిషనల్ డీసీపీ

నిజామాబాద్ రూరల్/ మోపాల్/ ఇందల్వాయి: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి అన్నారు. నగరంలోని ఆర్‌బీవీఆర్‌ఆర్ పాఠశాలలో రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి 156 జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కుంట వెంకటరామ్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యాయులు, యాజమాన్యం పాల్గొన్నారు. మోపాల్ మండలకేంద్రంలోని మండల మోటాటిరెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్‌బీవీఆర్‌ఆర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు పెద్దోళ్ల నవీన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పృథ్వీరాజ్, గంగారెడ్డి, నరేశ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మహేశ్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయి మండలంలోని గన్నారంలో ఆర్‌బీవీఆర్‌ఆర్ జయంతిని మండల రెడ్డి సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు బద్దం వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



ఖలీల్‌వాడి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కరిపె రవీందర్ తల్లి ఇటీవల మృతిచెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి, వారాల శ్రీనివాస్, శ్రీనివాస్, సాగర్, మంత చంద్రమోహన్, ఉపాధ్యక్షుడు మధుసూదన్, రాజప్రసాద్, సాయి, సభ్యులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌కు బస్సు నడపండి

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ నుంచి మోడల్ స్కూల్/కాలేజ్‌కు వెళ్లే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు నడిపించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) మండల కార్యదర్శి బి.మురళి డిమాండ్ చేశారు. శుక్రవారం మాస్‌లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిప్యూటీ రీజనల్ ఆఫీసర్ మధుసూదన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. డిప్యూటీ ఆర్ఎం సానుకూలంగా స్పందించినట్లు మురళి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, మోహన్, గోపీచంద్, రమేశ్, సుమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

సిరికొండ: మండలంలోని న్యావనంది జెడ్పీహెచ్‌ఎస్‌లో 2001–02లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని శుక్రవారం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

డిచ్‌పల్లిలో రైల్వేగేటు మూసివేత



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి స్టేషన్–ఘన్‌పూర్ గ్రామాల మధ్య ఉన్న రైల్వేగేటును శుక్రవారం ఉదయం మూసివేశారు. ఈ గేటును మూడు రోజులపాటు మూసి ఉంచనున్నారు. ఈ మేరకు పట్టాలకు సంబంధించిన మరమ్మతు పనులను రైల్వే సిబ్బంది ప్రారంభించారు. గేటు మూసివేతతో ఘన్‌పూర్, డిచ్‌పల్లి, ముల్లంగి, దూస్‌గాం, గిరిజన తండాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

ఎరువులను ఇతర ప్రాంతాలకు తరలించొద్దు



సిరికొండ: మండలంలో తీసుకున్న ఎరువులను ఇదే మండలంలో వినియోగించాలని, ఇతర ప్రాంతాలకు తరలించవద్దని మండల వ్యవసాయాధికారి టి నర్సయ్య తెలిపారు. మండలంలోని చీమన్‌పల్లిలో ఆటోలో తరలిస్తున్న ఎరువులను శక్రవారం తనిఖీ చేశారు. రైతులు యూరియాను ఒకేసారి నిల్వ చేసుకోకుండా దఫల వారీగా తీసుకెళ్లాలని సూచించారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

సిరికొండ: ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులు అధిక లాభాలు గడించవచ్చని నిజామాబాద్ రూరల్ ఏడీఏ కృష్ణ తెలిపారు. మండలంలోని చీమన్‌పల్లి రైతు వేదికలో పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. పంటను ఒక్కసారి నాటితే నాలుగేళ్ల తర్వాత 30 ఏళ్ల వరకు నిరంతర ఆదాయం వస్తుందన్నారు. ఏవో నర్సయ్య, హెచ్‌ఈవో రోహిత్, ఏఈవో నిఖిల్, రైతులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ నగర ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శివాజీ, వైస్ ప్రెసిడెంట్‌గా షారిక, కార్యదర్శిగా నరేందర్, కోశాధికారిగా శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీగా రామరాజు ఎన్నికయ్యారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



సిరికొండ: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని తహసీల్దార్ రవీందర్ రావు తెలిపారు. పీఎంశ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల/కళాశాలకు చెందిన యూత్, ఎకో క్లబ్ సభ్యులు మండల కేంద్రంలో మాదక ద్రవ్యాల వాడకంతో జరిగే అనర్థాలపై అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఎంఈవో రాములు, ప్రిన్సిపాల్ గడ్డం రాజేశ్‌రెడ్డి, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

సిరికొండ: మండలంలోని తూంపల్లిలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై బీజేపీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్, కార్యదర్శి జింక రాజేందర్, ఉపాధ్యక్షుడు గంగామురళి, సత్తూర్ రవి, అరికల రమేశ్, రావుట్ల రాజేశ్వర్, జింక బాలరాజ్, లింగారెడ్డి, సతీశ్, నర్సయ్య, రాజగోపాల్, రాజేందర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఐటీ సెల్ ఇన్‌చార్జికి సన్మానం

నిజామాబాద్ లీగల్: బీజేపీ ఐటీ సెల్ ఇన్‌చార్జిగా నియమితులైన యువ న్యాయవాది పిల్లి శ్రీకాంత్‌ను న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్, న్యాయవాదులు మురళీధర్, బిట్ల రవి, సుభాష్ రెడ్డి, కేశవ్, నరేశ్, శంకర్, పుణ్యరాజ్, మధుసూదన్, నారాయణ, అన్వేశ్, వెంకటేష్, శ్రీమన్, రాజశేఖర్, విక్రమ్, రోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో కుంకుమార్చన

నిజామాబాద్ రూరల్: నగరంలోని గుమస్తా కాలనీలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం రాత్రి ఆలయ అర్చకుడు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అమందు విజయ్ కృష్ణ, ధాత్రిక వేణుగోపాల్, లవంగ సదాశివ, హరీశ్, గంగోనె సంతోష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గెజిటెడ్ హెచ్ఎంగా పోశన్న

నిజామాబాద్ రూరల్: సారంగపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్ఎంగా ఎ.పోశన్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వెల్మల్ జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి సారంగపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు గెజిటెడ్ హెచ్ఎంగా ఆయన పదోన్నతి పొందారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పోశన్నను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. లలిత, డాక్టర్ సల్ల సత్యనారాయణ, రాధాకృష్ణ, గోపాల్, జావిద్, సాగర్, డాక్టర్ ఎస్.గంగాధర్, అనిత, ఎ.లలిత, స్వరూప, శ్రీలత, సుజాత, ఘనపురం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథ చెరువులో లైఫ్ గార్డ్ కార్యక్రమం

ఖలీల్‌వాడి: నగరంలోని ఖిల్లా రఘునాథ చెరువులో లైఫ్ గార్డ్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యులు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో పరమేశ్వర్, ఎస్ఎఫ్‌వో శంకర్, సభ్యులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ

సిరికొండ: మండల కేంద్రంతో పాటు హుస్సేన్‌నగర్, పందిమడుగు తదితర గ్రామాల్లో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. హుస్సేన్‌నగర్‌లో పార్టీ మండల ఉపాధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సిరికొండలో దేగాం సాయన్న, దిగంబర్, ఆసిఫ్, శోభన్, పందిమడుగులో డీసీసీ కార్యదర్శి చందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు..

సిరికొండ: మండల కేంద్రంలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో దేగాం సాయన్న, దిగంబర్, ఆసిఫ్, శోభన్, ప్రసాద్, రాజ్‌కుమార్, రమేశ్, సలాం, అసద్, వీడీసీ చైర్మన్ స్వామి పాల్గొన్నారు.